# పది ఆజ్ఞలు

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
2. నీవు … ఏ స్వరూపమునయినను విగ్రహమునయినను చేసికొనకూడదు.
3. నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు.
4. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా నాచరించుటకు జ్ఞాపకము చేసికొనుము.
5. నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము.
6. నరహత్య చేయకూడదు.
7. వ్యభిచరింపకూడదు.
8. దొంగిలింపకూడదు.
9. నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.
10. నీ పొరుగువానిదగు దేనినైనను చూచి ఆశింపకూడదు (నిర్గమ. 20:1–17).

దేవుడు ఇశ్రాయేలు జనాంగమునకు అనుగ్రహించిన ధర్మశాస్త్రము (ద్వితీయో. 4:7, 8) "ఆజ్ఞలు," "శాసనములు," "చట్టములు," "విధులు," "కట్టడలు," "తీర్మానాలతో" నిర్మింపబడినదై, పది ఆజ్ఞలను ఆ "నిబంధనకు" కేంద్రంగా కలిగియుంది. దేవుని ఏ ఆజ్ఞలను సూచించడానికైనా, "ధర్మశాస్త్రము" అనే పదం ప్రయోగింపబడింది. దీనికి మంచి సూచన కీర్తన. 119లో కన్పిస్తుంది. ఈ కీర్తనలో నిబంధన లేక పది ఆజ్ఞలు అన్న సంగతిని దావీదు యిందు ప్రస్తావింపకపోయినా, వాటిని అతడు, "ధర్మశాస్త్రము" (1 వ.), "శాసనములు" (2 వ.), "ఆజ్ఞలు (ధర్మ సూత్రాలు)" (4 వ.), "కట్టడలు" (5 వ.), "ఆజ్ఞలు" (6 వ.), "న్యాయవిధులు" (7 వ.), "కట్టడలు (అధికార శాసనం)" (16 వ.) అనేవాటిని అతడు అందులో చేర్చాడు. (తర్జుమాలు వేరుగా ఉండవచ్చు.)

దేవుడు ఇశ్రాయేలుకు యిచ్చిన ధర్మశాస్త్రమందు పది ఆజ్ఞలు చేర్చబడ్డాయి. అవి ఎలాగు యివ్వబడ్డాయో వివరింపబడక ముందు (ద్వితీయో. 5:6–21), ఈ ప్రతిపాదన కన్పిస్తుంది: "మోషే ఇశ్రాయేలీయులకిచ్చిన ధర్మశాస్త్రము ఇది. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి వెలుపలికి వచ్చుచుండగా … మోషే ఇశ్రాయేలీయులకు నియమించిన శాసనములు కట్టడలు న్యాయ విధులు ఇవి" (ద్వితీయో. 4:44, 45, 47).

ధర్మశాస్త్రం యివ్వడానికి పరిచయంగా, ద్వితీయోపదేశకాండం 5:1బి, 2లోని మోషే ప్రతిపాదన – పది ఆజ్ఞలను – "కట్టడలు" "విధులు"గా యోచింపవచ్చునని

సూచిస్తుంది: "ఇశ్రాయేలీయులారా, నేను మీ వినికిడిలో నేడు చెప్పుచున్న కట్టడలను విధులను విని వాటిని నేర్చుకొని వాటిననుసరించి నడువుడి. మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను."

ఇశ్రాయేలు జనాంగం యొక్క అవసరతలవరకు వెళ్లి వారి కార్యకలాపాలను అదుపులో ఉంచే ఆజ్ఞలతో నిబంధన రూపించబడింది. ధర్మశాస్త్రం యొక్క స్వభావం రెండవ ఆజ్ఞయందు చూపబడింది. "తన్ను ప్రేమించి తన ఆజ్ఞలను గైకొనువారి విషయములో వేయి తరములవరకు ఆయన కరుణించువాడై ఉన్నాడు" (ద్వితీయో. 5:10).

దేవుడు ఇశ్రాయేలుతో తన్ను బంధించుకున్న విధానాన్ని సూచించే ప్రాథమిక డాక్యూమెంట్ పది ఆజ్ఞలు. పది ఆజ్ఞలలో ఎనిమిది "కూడదని" అంటూ వ్యతిరేక రూపంలో యివ్వబడ్డాయి. నాల్గు, అయిదు మాత్రమే అనుకూలపు ప్రతిపాదనలుగా ఉన్నాయి: "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుము" మరియు, "నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము." ఆజ్ఞలన్నీ వాటి వివరణలు లేకుండ సంక్షిప్తంగా చెప్పబడ్డాయి.

గనుక నిబంధనను ఎలా అమలుపరచాలనే దానిని గూర్చి ప్రశ్నలు రావచ్చు: "ప్రతి ఆజ్ఞలో చేర్చబడి యున్నదేమి?"; "ఏ కార్యము ఆజ్ఞలను ఉల్లంఘింపజేస్తాయి?" "ఒక ఆజ్ఞ ఉల్లంఘింపబడిందో లేదో మనకెలా తెలుసు?"; "ఆజ్ఞను అతిక్రమించిన వ్యక్తి ఎలా శిక్షింపబడతాడు?" వగైరా ప్రశ్నలను గూర్చి మాట్లాడాలి. శాసనములు, కట్టడలు, న్యాయవిధులు, ఆజ్ఞలు వగైరాలు ఉన్నది ఈ ఉద్దేశం కొరకే (ద్వితీయో. 4:14 చూడు). ఈ విధులు, కట్టడలు లేకుండ, నిబంధన కేవలం బలహీనమైన కొన్ని సూత్రాలతో కూడినదై, వాటిని ఎలా అమలు చేయాలనే విషయంలో సరిపోయినంత సమాచారం లేనిదైయుండేదే. వివరింపబడిన ప్రతిపాదనలను అతిక్రమించడం, నిబంధనను అతిక్రమించడమే ఔతుంది. వీటికొరకు అనుబంధమైన హెచ్చరికలు యివ్వబడ్డాయి. వీటిని బట్టి పది ఆజ్ఞలయొక్క సరియైన కొలపరిమాణం ఎలాటిదో ఇశ్రాయేలీయులు గ్రహించుకోగలరు.

హెచ్చుగా వీటిలో ఆజ్ఞలను అతిక్రమించినవారికి మరణ శిక్ష విధింపబడాలి. దొంగిలించడం, అబద్ధమాడడం, ఆశించడం అనేవి మినహాయించబడ్డాయి. దొంగిలించడం అంటే ఒక వ్యక్తిని దొంగిలించితే మాత్రం మరణ దండన విధింప బడుతుంది (నిర్గమ. 21:16; ద్వితీయో. 24:7). అలాగే ఆశించడం కూడా, అది యితర ఆజ్ఞల అతిక్రమణకు దారి తీసినప్పుడు.